# ఇండియన్ జాగ్రఫీ

## భారతదేశం - నైసర్గిక స్వరూపాలు

భారతదేశాన్ని ప్రధానంగా పలు నైసర్గిక మండలాలుగా విభజించవచ్చు. అవి

1. హిమాలయా పర్వతాలు/ఉత్తర ఉన్నత పర్వతాలు
2. గంగా - సింధూ మైదానం/ఉత్తర మైదానాలు
3. ద్వీపకల్ప పీఠభూములు
4. తీర మైదానాలు
5. ఎడారి ప్రాంతం
6. దీవులు

### తీరమైదానాలు

★ భారత తీరరేఖ పొడవు (దీవులతో కలుపుకుని) సుమారు 7,516 కి.మీ.

★ భారతదేశ ప్రధాన భూభాగాన్ని ఆనుకుని ఉన్న తీరమైదానం పొడవు సుమారు 6,100 కి.మీ.

★ ఈ ద్వీపకల్ప భూభాగాన్ని ఆనుకుని ఉన్న భారత తీరమైదానాన్ని ప్రధానంగా

1. తూర్పు తీరమైదానం
2. పశ్చిమ తీరమైదానం అని విభజించవచ్చు.

### తూర్పు తీరమైదానం

★ ఇది ఉత్తరాన హల్దియా నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉంది.

★ తూర్పు తీరమైదానం ప్రధానంగా తూర్పు కనుమలకు - బంగాళాఖాతానికి మధ్య విస్తరించి ఉంది.

★ గోదావరి, కృష్ణ, కావేరి, పెన్నా లాంటి నదులు డెల్టాలు ఏర్పరచడం వల్ల పశ్చిమ తీరమైదానంతో పోల్చితే తూర్పుతీర మైదానం వెడల్పు ఎక్కువ.

★ తూర్పు తీరంలో ఉన్న ఈ డెల్టాలను దక్షిణ భారతదేశ ధాన్యాగారాలు అని పిలుస్తారు.

**తూర్పు తీరంలో ఉన్న ప్రధాన డెల్టాలు**

★ మహానది డెల్టా - ఒడిశా

★ కృష్ణ, గోదావరి డెల్టా - ఆంధ్రప్రదేశ్

★ కావేరి డెల్టా - తమిళనాడు

★ తూర్పు తీరంలో పొడవైన తీరరేఖ ఉన్న రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు.

★ తూర్పు తీరమైదానాన్ని వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో పిలుస్తారు.

1. పశ్చిమ్ బంగ - వంగతీరం
2. ఒడిశా - కళింగ తీరం/ఉత్కళ్ తీరం
3. ఆంధ్రప్రదేశ్ - కోస్తాతీరం/సర్కార్ తీరం
4. తమిళనాడు - కోరమండల్ తీరం.

## వంగ తీరమైదానం

★ దీన్నే బెంగాల్ తీరం అని కూడా పిలుస్తారు. ఇక్కడ గంగానది డెల్టా ఉంది.

★ ప్రపంచంలోనే పెద్ద అడవులైన 'సుందర్‌బన్స్' ఈ తీరమైదానంలోనే ఉన్నాయి.

## కళింగ తీరమైదానం

★ కళింగ తీరమైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా మహానది.

★ కళింగ తీరంలోని కోణార్క్ వద్ద ఉన్న చంద్రభాగ బీచ్ ఆసియాలోనే మొదటి బ్లూఫ్లాగ్ బీచ్.

★ ఈ తీర మైదానంలోనే చిలక సరస్సు అనే లాగూన్ ఉంది.

★ దేశంలో రెండో మిస్సైల్ లాంచింగ్ పాడ్ వీలర్ ఐలండ్ ఈ చిలక సరస్సులోనే ఉంది.

★ ఈ తీరమైదానంలోనే సిమ్లిపాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉంది.

## సర్కార్ తీరమైదానం

★ ఇది పులికాట్ సరస్సు నుంచి ఉత్తరాన ఉన్న ఉత్కళ్ తీరం వరకు ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించి ఉంది.

★ దీన్ని కుతుబ్‌షాహీల కాలంలో గోల్కొండ తీరం అని పిలిచేవారు.

★ తూర్పు తీరమైదానంలోని కృష్ణ - గోదావరి నదుల మధ్య ఉన్న పల్లపు ప్రదేశంలో కొల్లేరు సరస్సు ఏర్పడింది.

★ ఇది మంచినీటి సరస్సు.

★ దీని విస్తీర్ణం 250 చ.కి.మీ.

★ ఇది ఆంధ్రప్రదేశ్‌లో పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల మధ్య ఉంది.

★ కోస్తా, కోరమండల్ తీరమైదాన సరిహద్దుల్లో పులికాట్ అనే ఉప్పునీటి సరస్సు ఉంది.

★ పులికాట్ సరస్సు ఒక లాగూన్.

★ ఇది ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో ఉంది.

★ 'శ్రీహరికోట' పులికాట్ సరస్సులోని ప్రముఖ దీవి.

★ శ్రీహరికోటలో సతీష్‌ధావన్ రాకెట్ ప్రయోగకేంద్రం ఉంది.

**కోరమండల్ తీరం**

★ ఇది తమిళనాడులో పులికాట్ సరస్సు నుంచి రామేశ్వరం వరకు విస్తరించి ఉంది.

★ ఈ తీరంలో కావేరి డెల్టా విస్తరించి ఉంది.

## దీవులు

★ భారతదేశంలో మొత్తం 247 దీవులు ఉన్నాయి.

★ వీటిలో 204 దీవులు బంగాళాఖాతంలోనూ; మిగిలినవి అరేబియా మహాసముద్రం, మన్నార్ సింధు శాఖల్లో ఉన్నాయి.

★ అరేబియా సముద్రంలో ఉన్న దీవులను లక్షదీవులు అని, బంగాళఖాతంలో ఉన్న దీవులను అండమాన్, నికోబార్ దీవులని పిలుస్తారు.

## లక్షదీవులు

★ ఇవి ప్రవాహ భిత్తికలతో ఏర్పడిన దీవులు. అందుకే వీటిని పగడపు దీవులు అని కూడా పిలుస్తారు.

★ లక్షదీవులు 36 దీవుల సముదాయం.

★ వీటి విస్తీర్ణం సుమారు 32 చ.కి.మీ.

★ అత్యధిక అక్షరాస్యత ఉన్న కేంద్రపాలిత ప్రాంతం లక్షదీవులు.

★ లక్షదీవుల రాజధాని కవరత్తి.

★ ఇక్కడి ప్రధాన పంట కొబ్బరి.

★ లక్షదీవులకు సమీపంలో ఉన్న దేశం మాల్దీవులు.

**అండమాన్ - నికోబార్ దీవులు**

★ భారతదేశంలో అతిపెద్ద ఆర్చిపెలాగో అండమాన్ నికోబార్ దీవులు.

★ ఈ దీవులు అగ్నిపర్వత సంబంధిత దీవులు.

★ ఈ దీవుల రాజధాని పోర్ట్‌బ్లెయిర్.

★ వీటి విస్తీర్ణం సుమారు 8249 చ.కి.మీ.

★ ఇక్కడి ప్రధాన అగ్నిపర్వతాలు బారెన్, నార్కొండం.

★ ఇటీవలి కాలంలో వార్తల్లోకెక్కిన అండమాన్ నికోబార్ దీవుల్లోని ఆదిమవాసీ తెగ సెంటినలీస్.

★ అండమాన్ దీవులను, నికోబార్ దీవులను వేరుచేస్తున్న ఛానల్ 10° ఛానల్.

★ 1943 డిసెంబరు 30న సుభాష్ చంద్రబోస్ అండమాన్, నికోబార్ దీవులకు షాహిద్, స్వరాజ్ ద్వీపాలుగా పేరుపెట్టారు.

★ సుభాష్ చంద్రబోస్ గౌరవార్థం ప్రధాని నరేంద్రమోదీ 2018 డిసెంబరు 30న పోర్టుబ్లెయిర్‌ను సందర్శించి పలు ద్వీపాలకు పేర్లు మార్చారు. అవి

రాస్ ఐలండ్ - నేతాజీ సుభాస్ చంద్రబోస్ ద్వీప్

నీల్ ఐలండ్ - షహీద్ ద్వీప్

హేవ్‌లాక్ ఐలండ్ - స్వరాజ్‌ద్వీప్

**థార్ ఎడారి**

★ భారత ఉపఖండంలో అతిపెద్ద ఎడారి థార్ ఎడారి.

★ ఇది ఆరావళి పర్వతాలకు వెనుక భాగంలో, భారతదేశానికి పశ్చిమాన భారత్, పాకిస్థాన్‌లలో విస్తరించి ఉంది.

★ ఇది సుమారు 2 లక్షల చ.కి.మీ.లలో విస్తరించింది.

★ థార్ ఎడారిలోని అధికభాగం రాజస్థాన్‌లో; హరియాణా, పంజాబ్‌లలో కొద్ది ప్రాంతం విస్తరించి ఉంది.

★ థార్ ఎడారి ప్రాంతంలో వార్షిక వర్షపాతం తక్కువగా ఉండటం వల్ల ముళ్లపొదలు లాంటి జీరోఫైటిక్ వృక్షాలు కనిపిస్తాయి.

★ థార్ ఎడారి ప్రాంతంలో జోథ్‌పూర్, జైసల్మేర్, బికనీర్ లాంటి భారతదేశపు జనపదాలు నెలకొని ఉన్నాయి.

★ రాజస్థాన్‌కు పశ్చిమాన ఉన్న థార్ ఎడారి ప్రాంతాన్నే 'మరుస్థలి' అని కూడా అంటారు.

★ పవన నిక్షేపణ చర్య వల్ల ఇక్కడ ఏర్పడే ఇసుక దిబ్బలను డ్రెయిన్స్ అంటారు.

★ మరుస్థలికి తూర్పుగా ఆరావళి పర్వతాల మీదుగా విస్తరించి ఉన్న అర్ధ శుష్క శీతోష్ణస్థితి ఉన్న ప్రాంతాన్ని రాజస్థాన్ బగర్ అంటారు.

★ ఈ ప్రాంతంలో ప్లాయాలు/దాండియాలు అనే ఉప్పునీటి సరస్సులు ఉన్నాయి.

**ఉదా:** సాంబార్ సరస్సు.

★ ఈ ప్రాంతంలో ఉండే తాత్కాలిక నీటి ప్రవాహాలను రోహీలు అంటారు.

**ఉదా:** లూని, బాని నదులు.

★ ఎడారి నేలల పరిశోధనా కేంద్రం జోధ్‌పూర్‌లో ఉంది.

★ ఈ ప్రాంతంలో లిగ్నైట్, సహజవాయువు, జిప్సం, సున్నపురాయి లాంటి ఖనిజాలు ఇటీవలే బయటపడ్డాయి.

## మాదిరి ప్రశ్నలు

**1.** కిందివాటిలో ఏ రాష్ట్ర తీరాన్ని కోరమండల్ తీరం అని పిలుస్తారు? (2010, గ్రూప్ - 1)

a) గుజరాత్ b) మహారాష్ట్ర c) తమిళనాడు d) కేరళ

**2.** మలబార్ తీరప్రాంతపు బ్యాక్ వాటర్స్‌ను ఏమని పిలుస్తారు. (సివిల్ అసిస్టెంట్ సర్జన్, 2009)

a) లాగూన్‌లు b) ధరియన్ c) కీర్స్ d) కోస్

**3.** కృష్ణ, గోదావరి డెల్టాల మధ్య ఉన్న సరస్సు? (డీఎల్ - 2012)

a) పులికాట్ సరస్సు b) కొల్లేరు సరస్సు c) రామప్ప సరస్సు d) హంసల సరస్సు

**4.** కిందివాటిలో సుభాష్ చంద్రబోస్ ద్వీప్ అని దేన్ని పిలుస్తారు?

a) నీల్ ఐలండ్ b) రాస్ ఐలండ్ c) హేవ్‌లాక్ ఐలండ్ d) కచ్చతీవు ఐలండ్

**5.** కథియవార్ తీరం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?

a) ఆంధ్రప్రదేశ్ b) ఒడిశా c) కేరళ d) గుజరాత్

**6.** దేశంలో అతిపొడవైన తీరరేఖ ఉన్న రాష్ట్రం?

a) మహారాష్ట్ర b) ఆంధ్రప్రదేశ్ c) గుజరాత్ d) తమిళనాడు

**7.** ఆసియా ఖండంలోనే మొదటి బ్లూఫ్లాగ్ బీచ్?

a) చంద్రభాగ బీచ్ b) మెరీనా బీచ్ c) జుహు బీచ్ d) రామకృష్ణ బీచ్

**సమాధానాలు:** 1-c; 2-a; 3-b; 4-b; 5-d; 6-c; 7-a.

**రచయిత: మాన్యం మురళి**

# భారత భూగోళశాస్త్రం

## భారతదేశం - నైసర్గిక స్వరూపాలు

భారతదేశాన్ని ప్రధానంగా 5 నైసర్గిక మండలాలుగా విభజించవచ్చు. అవి:

1. ఉత్తర ఉన్నత ప్రాంతాలు/ హిమాలయ పర్వతాలు
2. ఉత్తర మైదానాలు/ గంగా - సింధు మైదానం
3. ద్వీపకల్ప పీఠభూమి
4. తీర మైదానాలు
5. దీవులు

### ఉత్తర మైదానాలు/ గంగా - సింధు మైదానం

★ హిమాలయ పర్వతాలకు దక్షిణంగా, ద్వీపకల్ప పీఠభూమికి ఉత్తరంగా ఉన్న మధ్యలోని లోతట్టు ప్రాంతం ప్లీస్టోసోన్ కాలం నుంచి ఇప్పటివరకూ హిమాలయ నదులు తీసుకువచ్చిన ఒండ్రు మట్టితో నిక్షేపితమై విశాలమైన మైదాన ప్రాంతం ఏర్పడింది.

★ ఇక్కడ ప్రవహించే గంగా - సింధు నదుల పేరు మీదుగా ఈ మైదాన ప్రాంతానికి గంగా - సింధు మైదానం అనే పేరు వచ్చింది.

★ గంగా - సింధు మైదానం సుమారు 7 లక్షల చ.కి.మీ. విస్తీర్ణంతో ఉంది.

★ ఇది సింధు నది ముఖ ద్వారం నుంచి గంగా నది ముఖద్వారం వరకు సుమారు 3,200 కి.మీ. పొడవున విస్తరించి ఉంది.

★ భారతదేశంలో దీని పొడవు సుమారు 2,400 కి.మీ.

★ గంగా - సింధు మైదానాల వెడల్పు అత్యధికంగా ఉత్తర్ ప్రదేశ్‌లోని అలహాబాద్ వద్ద (సుమారు 280 కి.మీ.), అతి తక్కువ వెడల్పు రాజ్‌మహల్ కొండల వద్ద (90 - 100 కి.మీ.) ఉంది.

★ గంగా - సింధు మైదాన ప్రాంతంలో ప్రధానంగా నాలుగు రకాల భూస్వరూపాలు కనిపిస్తాయి.

1. భాబర్ నేలలు
2. టెరాయి నేలలు
3. భంగర్ నేలలు
4. ఖాదర్ నేలలు

**భాబర్ నేలలు**

✪ శివాలిక్ కొండల పాదాల వెంబడి విసనకర్ర ఆకారంలో ఉండే గుళకరాళ్లతో కూడిన సచ్ఛిద్ర మండలాన్ని భాబర్ అంటారు.

✪ సింధూ నది నుంచి తీస్తా నది వరకు ఈ ప్రాంతం విస్తరించి ఉంది.

✪ చిన్నచిన్న హిమానీ నదులు ఈ ప్రాంతానికి వచ్చేటప్పటికి కనుమరుగైపోతాయి.

✪ వీటి వెడల్పు సుమారు 8 నుంచి 16 కి.మీ. వరకు ఉంటుంది.

✪ అసోంలో భాబర్ నేలలు విస్తరించి ఉన్న ప్రాంతాన్ని 'డ్యూర్స్' అని పిలుస్తారు.

**టెరాయి నేలలు**

✪ ఇవి భాబర్ నేలలకు దక్షిణంగా విస్తరించి ఉన్నాయి.

✪ భాబర్ ప్రాంతంలో ఇంకిపోయిన చిన్నచిన్న హిమానీ నదులు భాబర్‌కు దక్షిణంగా మళ్లీ భూ ఉపరితలంపైకి వచ్చి ప్రవహించడం వల్ల ఈ ప్రాంతంలో ఏర్పడిన చిత్తడి నేలలనే టెరాయి నేలలు అంటారు.



R-17-3-19

- ఈ ప్రాంతం దట్టమైన అడవులు, అనేక వన్య మృగాలతో నిండి ఉంది.

**భంగర్ నేలలు**

- టెరాయి నేలలకు దక్షిణంగా ప్రాచీన కాలంలో ఏర్పడిన ఒండలి మట్టిని భంగర్ నేలలు అంటారు.

**ఖాదర్ నేలలు**

- నదీ తీరానికి దగ్గరగా ఉండి, ఇటీవలి కాలంలో ఏర్పడిన ఒండలి మట్టి ఉన్న నేలలను ఖాదర్ నేలలు అంటారు.
- పంజాబ్ ప్రాంతంలో ఈ ఖాదర్ నేలలను 'బెట్స్' అని పిలుస్తారు.
- పై 4 రకాల భూ స్వరూపాలే కాకుండా గంగా - సింధు మైదానాల్లో ఉత్తర్ ప్రదేశ్, హరియాణా రాష్ట్రాల్లోని చవుడు, లవణీయ, స్ఫటికీయ భూభాగాలను రే/ కల్లార్ అంటారు. వీటినే చవిటి నేలలు అని కూడా పిలుస్తారు. కార్బొనేట్, బైకార్బోనేట్ లాంటి లవణాల వల్ల ఇవి క్షార స్వభావాన్ని కలిగి ఉంటాయి.
- పంజాబ్‌లోని శివాలిక్ కొండల పాదాల వద్ద ఏర్పడే చిన్నచిన్న నీటి గుంతలను 'చోస్' అని పిలుస్తారు.
- గంగా - సింధు మైదానం విస్తరించి ఉన్న ప్రాంతాలను ఆధారంగా చేసుకుని 4 భాగాలుగా విభజించవచ్చు.

### పంజాబ్ - హరియాణా మైదానాలు

- ఈ ప్రాంతంలో రావి, బియాస్, సట్లెజ్ నదులు ప్రవహిస్తున్నాయి.
- ఈ ప్రాంతం ప్రధానంగా 'దోఆబ్'లకు ప్రసిద్ధి.
- రెండు నదుల మధ్య ఉన్న సారవంతమైన ప్రాంతాన్ని దోఆబ్ అంటారు.

### రాజస్థాన్ మైదానాలు

- దీన్నే మరుస్థలి ప్రాంతం, రాజస్థాన్ భగర్ అని కూడా అంటారు.
- ఈ మైదాన ప్రాంతంలోనే థార్ ఎడారి విస్తరించి ఉంది.
- ఈ ప్రాంతంలోని ఉప్పునీటి కయ్యలను 'రన్స్' అని పిలుస్తారు.

### గంగా మైదానం

- యమునా నది నుంచి గంగా నది ముఖ ద్వారం వరకు విస్తరించి ఉంది.
- ఈ ప్రాంతంలో ఉన్న అతిపెద్ద దోఆబ్ 'గంగా యమున దోఆబ్'.
- ఈ ప్రాంతాన్ని ఎగువ, మధ్య, దిగువ గంగా మైదానాలుగా విభజించవచ్చు.
- ఎగువ గంగా మైదాన ప్రాంతం ఉత్తర్ ప్రదేశ్‌లో, మధ్య గంగా మైదానం ఉత్తర్ ప్రదేశ్, బిహార్ ప్రాంతంలో, దిగువ గంగా మైదానం పశ్చిమ్‌బంగ రాష్ట్రంలోనూ విస్తరించి ఉంది.
- ఎగువ గంగా మైదానం వాలు ఉత్తర్ ప్రదేశ్‌లో ఎక్కువగా ఉండటం వల్ల వరదలు అధికంగా సంభవిస్తాయి.
- మధ్య గంగా మైదానంలో బిహార్‌లోని కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు.
- దిగువ గంగా మైదానంలో ప్రపంచంలోనే అతి పెద్ద డెల్టా అయిన సుందర్‌బన్స్ ప్రాంతం పశ్చిమ్ బంగ, బంగ్లాదేశ్‌లలో విస్తరించి ఉంది.

### బ్రహ్మపుత్ర మైదానం

- అసోం ప్రాంతంలోని మైదానాన్ని బ్రహ్మపుత్ర మైదానం అంటారు.
- ఇది సాధియా నుంచి ధుబ్రి వరకు విస్తరించి ఉంది.
- ఈ ప్రాంతం నదీ క్రమక్షయాలకు ప్రసిద్ధి.
- ఈ మైదాన ప్రాంతంలోనే బ్రహ్మపుత్ర నది వల్ల ఏర్పడిన నదీ ఆధార 'ముజులీ దీవి' ఉంది.

## ద్వీపకల్ప పీఠభూమి

- భారతదేశంలోనే అత్యంత ప్రాచీన శిలలతో కూడిన ప్రాంతం.
- అగ్నిశిలలు, రూపాంతర శిలలతో కూడి గోండ్వానా భూమిలో భాగంగా ఉండేది.
- ఇది సుమారు 16 లక్షల చ.కి.మీ. విస్తీర్ణంతో దేశంలోనే అతి పెద్ద భౌతిక విభాగం.

## ద్వీపకల్ప పీఠభూమి సరిహద్దులు

వాయవ్యాన - ఆరావళి పర్వతాలు; ఉత్తరాన బుందేల్ ఖండ్ ఉన్నత భూమి అంచు; ఈశాన్యంలో రాజ్‌మహల్ కొండలు; పడమటి అంచులో పశ్చిమ కనుమలు, తూర్పు అంచున తూర్పు కనుమలు సరిహద్దులుగా ఉన్నాయి.

☛ ఈ బృహత్ ద్వీపకల్పాన్ని ప్రధానంగా ఉత్తరాన మాళ్వా పీఠభూమి, దక్షిణాన దక్కన్ పీఠభూమి అని రెండు ప్రాంతాలుగా విభజించవచ్చు.

☛ మాళ్వా పీఠభూమి నర్మదా నది పగులు లోయకు ఉత్తరంగా ఉంది.

☛ ఈ పీఠభూమికి వాయవ్యంగా ఆరావళి పర్వతాలు, దక్షిణంగా వింధ్య పర్వతాలు విస్తరించి ఉన్నాయి.

☛ ప్రాచీన కాలంలో అగ్నిపర్వత ఉద్భేదనం జరిగినప్పుడు లావాపటలాలు ఒకదానిపై మరోటి పేరుకుపోవడం వల్ల దక్కన్ పీఠభూమి ఏర్పడింది.

☛ ఇది క్రమరహిత త్రిభుజాకారంగా విస్తరించి ఉంది.

☛ ఈ పీఠభూమి వాయువ్యం నుంచి ఆగ్నేయానికి వాలి ఉండటం వల్ల ఈ ప్రాంతం నుంచి ప్రవహించే మహానది, గోదావరి, కృష్ణ, తుంగభద్ర లాంటి నదులన్నీ తూర్పువైపుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తున్నాయి.

☛ దక్కన్ పీఠభూమిని మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ పీఠభూములుగా విభజించవచ్చు.

☛ మహారాష్ట్ర పీఠభూమి ప్రాంతం నాప స్థలాకృతిని కలిగి ఉంది.

☛ దక్కన్ పీఠభూమికి దక్షిణాన ఉన్న కర్ణాటక పీఠభూమి గ్రానైట్ శిలలతో ఏర్పడింది.

☛ తెలంగాణ పీఠభూమి ప్రధానంగా ఆర్కియన్ శిలలతో ఏర్పడింది.

☛ మేఘాలయ ప్రాంతంలో విస్తరించి ఉన్న పీఠభూమి ప్రాంతాన్ని షిల్లాంగ్ పీఠభూమి అంటారు.

☛ ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ్ బంగ ప్రాంతాల్లో విస్తరించి ఉన్న పీఠభూమి ప్రాంతాన్ని ఛోటానాగ్‌పూర్ పీఠభూమి అని పిలుస్తారు.

☛ ఛోటానాగ్‌పూర్ పీఠభూమి అనేక ఖనిజాలకు, బొగ్గు గనులకు ప్రసిద్ధి.

☛ అందువల్లనే ఛోటానాగ్‌పూర్ పీఠభూమి ప్రాంతాన్ని 'రూర్ ఆఫ్ ఇండియా' అని పిలుస్తారు.

## మాదిరి ప్రశ్నలు

**1.** భూవిజ్ఞాన శాస్త్రజ్ఞుల ప్రకారం భారతదేశంలో అతి పురాతనమైన ముడుత పర్వతాలు ఏవి?

ఎ) ఆరావళి పర్వతాలు బి) వింధ్య పర్వతాలు
సి) సాత్పూరా పర్వతాలు డి) హిమాలయ పర్వతాలు

**2.** 'రూర్ ఆఫ్ ఇండియా' అని పిలిచే ప్రాంతం ఏది?

ఎ) ఛోటానాగ్‌పూర్ పీఠభూమి బి) మాళ్వా పీఠభూమి
సి) దక్కన్ పీఠభూమి డి) కర్ణాటక పీఠభూమి

**3.** గంగా - సింధు మైదానాల్లో ఉండే చిత్తడి ప్రాంతాన్ని ఏమంటారు?

ఎ) భాబర్ బి) భంగర్ సి) ఖాదర్ డి) టెరాయి

**4.** దోఆబ్‌లకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం?

ఎ) బ్రహ్మపుత్ర మైదానం  బి) పంజాబ్ - హరియాణా మైదానం

సి) రాజస్థాన్ మైదానం  డి) గంగా మైదానం

**5.** 'బిహార్ దుఃఖదాయని' అని ఏ నదిని పిలుస్తారు?

ఎ) దామోదర్ నది  బి) బెట్వా నది  సి) కోసి నది  డి) కెన్ నది

**6.** భారతదేశంలో అతిపెద్ద భౌతిక విభాగం?

ఎ) హిమాలయ ప్రాంతం  బి) ఎడారి ప్రాంతం

సి) ద్వీపకల్ప ప్రాంతం  డి) తీరమైదాన ప్రాంతం

**7.** ఇటీవలి కాలంలో ఏర్పడిన ఒండలి నేలలను ఏమంటారు?

ఎ) భాబర్  బి) భంగర్  సి) ఖాదర్  డి) టెరాయి

## సమాధానాలు

1-ఎ; 2-ఎ; 3-డి; 4-బి; 5-సి; 6-సి; 7-సి.

**రచయిత: మాన్యం మురళి**